08ATP23_08ATP23.qxd 23-03-2025 PM 11:25 Page 1



## ఎంపిపి ఎన్నికలకు ఎంపిటిసిలకు నోటీసులు

- అందుబాటులో లేని ఎంపిటిసిలు




ఎంపిటిసి ఇళ్లకు నోటీసులు అతికిస్తున్న అధికారులు

**రామగిరి, మార్చి 23 ప్రభాతవార్త**

మండల ప్రజాపరిషత్ అధ్యక్ష ఎన్నిక ఈ నెల 27న జరగనున్నడంతో ఎంపిటిసిలకు మండల పరిషత్ కార్యాలయం నుంచి నోటీసులు పంపారు. శని, ఆదివారాల్లో వారికి నోటీసులు అతికించేందుకు వెళ్లగా ఆరు మంది ఎంపిటిసిలు అందుబాటులోలేరు. దీంతో అందుబాటులో లేని ఎంపిటిసిలందరు వైసిపి వర్గీయులే. పేరూరు-2, కొండాపురం, ఎంసిపల్లి, కుంటిమద్ది, గండిమర్రి, పోలేపల్లి ఎంపిటిసిలు అందుబాటులో లేకపోవడంతో వారి ఇళ్ల ముందర గోడలకు అధికారులు నోటీసులు అతికించారు. ఫోన్ ద్వారా వారి సమాచారం అందించేందుకు కూడా వారు అందుబాటులో లేరని తెలిసింది. మండలంలో 10 ఎంపిటిసిలుండగా 9 స్థానాల్లో వైసిపి వర్గీయులే గెలిచారు. అందులో ఇద్దరు అసంతృప్తితో పార్టీకి దూరంగా ఉండటం, ఒకరు టిడిపి వర్గీయులు కావడం, మిగిలిన ఆరు మంది వైసిపి నాయకులు వారి ఆధీనంలో ఉంచుకున్నట్లు సమాచారం. వారిలో కూడా ఇద్దరు టిడిపి వర్గీయులతో అందుబాటులో ఉన్నారన్న సమాచారంతో వైసిపి రెబల్ అభ్యర్థులు ఎంపిపి అవుతారని సమాచారం. జనరల్ మహిళకు ఎంపిపి రిజర్వు కావడంతో మహిళా ఎంపిటిసిలైన ఎంసిపల్లి, పేరూరు-2 వారికి అవకాశం ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. శనివారం సాయంత్రం ఎంసిపల్లి ఎంపిటిసి ఆదిలక్ష్మి, పుట్టపర్తి ఎస్సీ కార్యాలయానికి వెళ్లి ఈ నెల 27న జరిగే ఎంపిపి ఎన్నిక ప్రశాంతంగా జరిగేలా చూడాలని వినతిపత్రం అందించినట్లు తెలిసింది. ఎన్నిక సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## తాళెమరదహళ్లి లో ఉచిత ఆరోగ్య చికిత్స శిబిరం



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న డి.సి.సి బ్యాంక్ డైరెక్టర్ టి.యన్.నరసింహయ్య

**పావగడ, మార్చి 23 ప్రభాతవార్త**

పావగడ తాలూకాలోని తాళెమరదహళ్లి గ్రామంలో ఆదివారం జెడిఎస్ యువనేత పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భగవాన్ మహావీర్ జైన్ ఆసుపత్రి, సప్తగిరి వైద్యకీయ మహా విద్యాలయ ఆసుపత్రి, వాసన్ ఐ కేర్, కావేరి చారిటబుల్ రక్త కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పావగడ డి.సి.సి బ్యాంక్ డైరెక్టర్ టి.యన్.నరసింహయ్య జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి ఉచిత ఆరోగ్య చికిత్సా శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొంత ఊరిలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా వుందని అందుకు ఆంజనేయలును అభినందించారు. ఇంకా మారుమూల గ్రామాల్లో కూడా ఉచిత ఆరోగ్య చికిత్సా శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు మాట్లాడుతూ..సరైన వైద్య సేవలు లేకనే మా తల్లిదండ్రులను కోల్పోయానని ఆ బాధ ఇంక ఎవరికి రాకూడదన్న ఉద్దేశ్యంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గద్గద స్వరంతో తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని మీ అందరి ఆశీస్సులు సహకారాలు వుంటే మారుమూల గ్రామాల్లో కూడా ఉచిత ఆరోగ్య చికిత్సా శిబిరాలు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ శిబిరంలో దాదాపు మూడు వందల మంది కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టి యన్ ఆంజనేయులు, అమిలినేని ఉగ్రప్ప, అమిలినేని రామన్న, అమిలినేని సన్న నరసింహయ్య, క్రిష్ణా రెడ్డి, గోపాల,హనుమప్ప పాల్గొన్నారు.

## వీఎస్ఆర్ లా కాలేజీలో 5 సంవత్సరాల లా కోర్సు ప్రారంభం



బళ్లారిలోని వీఎస్ఆర్ లా కాలేజీ

**బళ్లారి, మార్చి23, ప్రభాతవార్త**

జిల్లాలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా ఉన్న వీరశైవ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలోని ఉన్కి సన్నరుద్రప్ప(వీఎస్ఆర్) లా కళాశాలలో సోమవారం ఉదయం 8 గంటలకు ఐదు సంవత్సరాల లా కోర్సు తరగతులు ప్రారంభించే కార్యక్రమం జరగనుంది. రాష్ట్ర న్యాయవిశ్వ విద్యాలయం ఛాన్సలర్, ప్రొఫెసర్ సి.బసవరాజ్ లా కోర్సును ప్రారంభిస్తారు. ఇప్పటివరకు డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులకు మూడు సంవత్సరాల లా కోర్సు చదివేందుకు ఈ కాలేజీలో అవకాశం ఉండేది. పీయూసీ అనంతరం ఐదు సంవత్సరాల బీఏ, ఎల్ఎల్బీ డిగ్రీ చేసేందుకు ఇతర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లాల్సి వచ్చేది. వీరశైవ విద్యావర్ధక సంఘం దీనిని గమనించి తమ కళాశాలలోనే ఐదు సంవత్సరాల బీఏ, ఎల్ఎల్బీ ఇంటిగ్రేటెడ్ కోర్సును 2024-25 సంవత్సరానికి ప్రారంభించడం జరుగుతుందని వీవి సంఘం అధ్యక్షుడు డా.కణేకల్ మహంతేష్ తెలిపారు. తొలిబ్యాచ్‌లో 27 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నట్లు, 66 మంది విద్యార్థుల ప్రవేశానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. సోమవారంనాడు ఈ కోర్సు తరగతులు ప్రారంభించే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపిన ఆయన, ఈ కార్యక్రమానికి బళ్లారి జిల్లా న్యాయమూర్తి కె.జి.శాంతి, జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి రాజేష్ ఎన్.హొసమనె, వీవి సంఘం ఉపాధ్యక్షుడు జానెకుంట బసవరాజ్, సంఘం కార్యదర్శి డా.అరవింద్ పాటిల్, సహ కార్యదర్శి యాల్పి మేటి పంపన్నగౌడ, కోశాధికారి బైలువద్దిగేరి ఎర్రిస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కాలేజీ పాలకమండలి అధ్యక్షుడు జి.నరేంద్రబాబు, సభ్యులు యు.ప్రభుదేవా, ఎ.చంద్రశేఖర్, సంఘం కార్యవర్గ సమితి సభ్యులు, ప్రిన్సిపాల్ రజనీకుమారి పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

## బీఎస్పీ మహిళా నాయకురాలికి చేయూత...!

**ధర్మవరం, మార్చి23 (ప్రభాతవార్త)**

బహుజన సమాజ్ పార్టీ మహిళా నాయకురాలు ఆ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆది వారం చేయూతనందిం చారు. షుగర్ వ్యాది ఎక్కువై కాలు తొలగించడంతో ఆమె వైద్యఖర్చులకు రూ.50వేలు అవసరం కాగా సత్యసాయిజిల్లా బీఎస్పీ కమిటితరపున రూ.5వేలు. ఎమ్మార్పీఎస్ నాయకులు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లోబీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాయుడు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే ఆంజనేయులు, కె. వెంకటేశ్, పాల్గొన్నారు.

## ఎస్సి హాస్టల్ మరమ్మతు పనులను పరిశీలించిన సోషల్ వెల్ఫేర్ అధికారి

-పాల్గొన్న ఎస్సి, ఎస్టి జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్



హాస్టల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 23 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణంలోని ఎస్సి హాస్టల్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి శివరంగప్రసాద్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దేవరకొండ ఉమాశంకర్ వున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ మరమ్మతుల్లో భాగంగా చేపడుతున్న పెయింటింగ్, ఎలక్ట్రీషియన్ వర్క్ తదితర పనుల నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో ఉమాశంకర్ విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని పిల్లల విద్య కోసం

## రూ.1.10 లక్షల ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందచేస్తున్న మిత్ర బృందం

**గోరంట్ల, మార్చి 23 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణంలోని ఎస్ఎపిఎస్ జూనియర్ కళాశాలలో 1992-94 బ్యాచ్ ఇంటర్‌లో కలసి ఆనాడు చదువుకున్న తోటి విద్యార్థి సూర్యనారాయణ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆనాటి పూర్వ విద్యార్థుల బృందం ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా ఆనాటి మిత్రుడు కుటుంబ సభ్యులైన భార్య భారతి, కుమారులు సాయిచరణ్‌తేజ్, రామ్‌చరణ్‌తేజ్‌ల విద్యాభివృద్ధికి గాను 1.10 లక్షల రూపాయల నగదును అందచేసి తమ మిత్రుడిపై వున్న మమకారాన్ని ఆత్మీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి తోటి మిత్రులు బెంగళూరులో స్థిరపడిన మాధవరెడ్డి, హరికృష్ణ, మనోహర్, వాల్మీకి నరేంద్ర, మల్లికార్జున, గోల్డ్‌షాప్ యజమాని శివకుమార్, ప్రసాద్, విష్ణువర్ధన్, ఉమాశంకర్‌రెడ్డి, రమేష్, టీచర్ పద్మలత, నాగమణి, రాధా, రమణమ్మ, గాయత్రీ, తదితరులు పాల్గొన్నారు.

## డీవైఎఫ్ఐచే అమరవీరుల దినాచరణ




డీవైఎఫ్ఐ కార్యాలయంలో అమరవీరుల దినాచరణ సందర్భంగా నివాళులు అర్పిస్తున్న పదాధికారులు

**బళ్లారి, మార్చి23, ప్రభాతవార్త**

జిల్లా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల అమరవీరుల దినాచరనను డీవైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించారు. అధ్యక్షుడు ఎర్రిస్వామి భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చేసిన త్యాగం భారతీయుల విప్లవశక్తిని నలుదిశలా చాటి చెప్పిందన్నారు. రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల పోరాట పటిమను వివరించిన ఆయన, వారి తత్వ సిద్ధాంతాలను నేటి యువతరానికి ఎంతగానో ఉపయోగకరమవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా కోశాధికారి బి.పి.నవీన్, జిల్లా క్రీడాధ్యక్షుడు ఎన్.ఎర్రిస్వామి, తాలూకా అధ్యక్షుడు ఎ.తిప్పేరుద్ర, మస్తాన్‌సాబ్, దొడ్డబసప్ప, అగసర వీరేష్, జె.ఎస్.యశ్వంత్, ఎ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనక దుర్గమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

- రూ.74,21,390 నగదు సేకరణ



కనకదుర్గమ్మ గుడిలో హుండీ లెక్కింపులో సేకరించిన నగదు మొత్తాన్ని చూపుతున్న ఈఓ హనుమంతప్ప

**బళ్లారి, మార్చి23, ప్రభాతవార్త**

నగర ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ కనకదుర్గమ్మ హుండీ లెక్కింపు కార్యం జరుగగా, హుండీలో భక్తులు వేసిన నగదు మొత్తం రూ.74,21,390గా ఉన్నదని దేవస్థానం కార్యనిర్వహణాధికారి హనుమంతప్ప తెలిపారు. 19-10-2024 నుంచి 31-03-2025 వరకు జరిగిన హుండీ లెక్కింపులో ఈ నగదును గుర్తించినట్లు, అలాగే మొక్కు తీర్చుకునే భక్తులు హుండీలో వేసిన బంగారు, వెండి ఆభరణాలు మొత్తం 0136.000 గ్రాములుగా ఉన్నదని తెలిపారు. ఆకుపూజ, పంచామృతాభిషేకం, కుంభపూజ, గండాదీపం, అఖండపూజ, పావళా, పూల అలంకార సేవలకు విధించే రుసుము కూడా లెక్కించిన నగదులో జమ కాబడిందని, ఈ మొత్తాన్ని దేవస్థానం ట్రస్టు అధికారిక బ్యాంకు ఖాతాకు జమ చేస్తున్నట్లు, ఆలయంలో జరిగే అభివృద్ధి పనులకు ఈ నిధులను వినియోగించడం జరుగుతుందని అధికారి హనుమంతప్ప తెలిపారు.

## ఈనెల 25న చలో కలెక్టరేట్ కార్యక్రమన్ని జయప్రదం చేయండి: సిపిఎం నాయకులు

**కొత్తచెరువు మార్చి 23 ప్రభాతవార్త**

సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ ఎస్ వెంకటేష్ సీనియర్ నాయకులు రామకృష్ణ పిలుపునిచ్చారు కొత్తచెరువు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వివిధహామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉపాధి కూలీలకు గత 12 వారాల నుంచి పేరుకుపోయిన బకాయిలను వెంటనే చెల్లించడానికి కృషి చేయాల్సిన రాజకీయ నాయకులు వాటిలో ఉన్న సోర్స్ నీ కాజేయడానికి వీటిని పూర్తిగా నిర్వీర్యం చేయడానికి మాత్రం కొంతమంది రాజకీయ నాయకులు బాగా కృషి చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు నష్టం చేస్తున్న లైనింగ్ పనులను తక్షణం ఆపి కాలువలను వెడల్పు చేయడానికి కృషి చేయాలన్నారు. రాయలసీమ జిల్లాల్లో లైనింగ్ పనులు చేపడితే కరువుతో అల్లాడుతున్న రైతులకు భూగర్భ జలాలు ఎండిపోయి బోరు బావులు ల లో నీరు ఇంకిపోతే ఇంకా అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది అన్నారు. జిల్లా సెంటర్ గా ఉన్న పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు ప్రాంతాల్లో జగనన్న ఇండ్లును, టీడ్కో ఇండ్లు 80 శాతం పూర్తి ఆయన ఇంకా 20 శాతం పూర్తి కాలేదు ఈ 20 శాతాన్ని ప్రభుత్వమే నిధులతో ఇండ్లను పూర్తి చేసి వేలాదిమంది లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలన్నారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్బన్ లో రెండు సెంట్లు రూరల్ లో మూడు సెంట్లు ఇల్లు లేని నిరుపేదలందరికీ వెంటనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.జిల్లాలో వందలాది గ్రామాలలో స్మశానాలు లేక చనిపోతే వాటిని పూడ్చు కోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న ప్రతి గ్రామానికి భూమినీ కేటాయించి స్మశానాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నిటీపై ఈనెల 25న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బ్యాల్ల అంజి, సిపిఎం మండల కార్యదర్శి సాకే ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్, కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్, సిఐటియు మండలం కో కన్వీనర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

## కొబ్బరి చెట్లకు పిందెలు లేవు

- చెట్టుకు 2వేలు కొబ్బరి కాయలు కాసేవి
- ఈ సంవత్సరం కనీసం వంద కూడా కాయలు లేవే..!
- ఒక్క కొబ్బరికాయ రేటు 50 రూపాయలు
- హడలిపోతున్న సామాన్య ప్రజలు



**అగళి, మార్చి 23 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా కొబ్బరి, వక్క చెట్లను రైతులు విరివిగా పెంచారు. మండలంలో వేలాది వక్క, కొబ్బరిచెట్లు ఉన్నాయి. గత 30 ఏళ్ల క్రితం భూగర్భ జలాలు అడుగంటి, సువర్ణముఖి నదిలో ఉన్న ఇసుకను అక్రమార్కులు కర్ణాటకకు తోలి సొమ్ము చేసుకోవడం మూలంగా భూగర్భ జలాలు తగ్గి వేలాది బోర్లు, బాబులు, కొబ్బరి చెట్లు, వక్క చెట్లు ఎండిపోయాయి. 30 ఏళ్ల అనంతరం ఎడతెరిపి లేని వర్షానికి గత రెండేళ్ల క్రితం చెరువులన్నీ నిండాయి. బోర్లలో, బావుల్లో భూగర్భ జలాల మట్టం పెరిగింది. వక్క, కొబ్బరి చెట్లను సైతం రైతులు రెండోసారి బాగా పెంచుతున్నారు. గత ఏడాది కొబ్బరిచెట్లలో విపరీతమైన దిగుబడి వచ్చింది. ఐదు, పది రూపాయలకే ఒక కొబ్బరి కాయ దొరికేది, ఈ ఏడాది ఎండలు మండుతుండటంతో కొబ్బరి చెట్లలో పిందెలు కూడా లేకుండా మాడిపోతున్నాయి. ఒకప్పుడు ఒక ఎకరా కొబ్బరి తోట ఉంటే వేలాది కొబ్బరి కాయల దిగుబడి వచ్చేది, అధిక ఉష్ణోగ్రత కారణంగా కొబ్బరి చెట్లలో పిందెలు లేక ఎకరా కొబ్బరి తోట ఉంటే వందల్లో కొబ్బరి కాయల దిగుబడి వస్తుంది. ఫలితంగా ఒక్కొ కొబ్బరి కాయ రేటు రూ.50 పలుకుతోంది. వరుసగా శివరాత్రి, ఉగాది పండుగలు రావడంతో సామాన్యకుటుంబానికి కూడా కొబ్బరి కాయలు అవసరం ఉంది. అయితే వాటిని కొనే స్థాయిలో పేదలు లేరు. సంబంధిత ఉద్యాన వన అధికారులు చొరవ తీసుకుని కొబ్బరి దిగుబడి ఎందుకు తగ్గింది, దిగుబడి పెరగడానికి ఏం చర్యలు తీసుకోవాలో రైతులకు సూచనలు,సలహాలను ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఒక్క అగళి మండలంలోనే కాదు, దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా కొబ్బరి కాయల దిగుబడి తగ్గిపోవడంతో కొబ్బరి సాగు చేసే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉగాది పండుగను పురస్కరించుకొని షటిల్ టోర్నమెంట్



లయన్స్‌క్లబ్‌లో జరుగుతున్న షటిల్ పోటీల దృశ్యం

**ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త**

ఉగాది పండుగను పురస్కరించుకొని పట్టణంలోని లయన్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో షటిల్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. టోర్నమెంటులో 15 బృందాలు పాల్గొంటుండగా పోటీలు 2 రోజులపాటు కొనసాగుతాయని పోటీల్లో విజేతలుగా నిర్వహించిన వారికి ఉగాది పండుగ రోజు బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు, బహు మతుల ప్రదాతలు టి.గణేష్‌బాబు, సప్తగిరి మల్లికార్జున, చంద్రశేఖర్, లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు బాలచంద్ర, సురేంద్ర, సంజీవరెడ్డి, నరేష్, సప్తగిరి మల్లికార్జున, గణేష్‌బాబు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం విద్యార్థులకు, యువతకు మార్గదర్శం: ఎస్ఎఫ్ఐ




భగత్ సింగ్ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**రాయదుర్గం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త:**

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో భగత్ సింగ్ పేరు చిరస్మరణీయమైనదని, ఆయన త్యాగం విద్యార్థులకు, యువతకు మార్గదర్శనమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు బంగి శివ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బీసీ హాస్టల్లో విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్‌తో పాటు రాజ్‌గురుసుఖదేవులు చేసిన త్యాగం కళ్ళ ముందు కనిపిస్తుందని, ఈ దేశం కోసం బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన ఈ విప్లవ యోధుడి ఆలోచనలు, విప్లవ భవజాలం ఈ సమాజానికి, ఈ తరం యువతకు ఎంతగానో అవసరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 77సంవత్సరాలు అయినా నేడు మనం చూస్తున్న భారతదేశం ఆయన కలలు కన్న దిశలోనే ఉందా? అని ప్రశ్నించుకుంటే ఖచ్చితంగా లేదు అనే సమాధానం స్పష్టంగా కనిపిస్తుందని, నేటి యువతరం తమ శక్తిని సమాజ నిర్మాణానికి కాకుండా, వ్యసనాల ఊబిలో చిక్కుకుపోయి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటోందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్, వంశీ, వలి, అరవింద్, మహబూబ్‌బాషా, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## హేమావతి సిద్దేశ్వరస్వామికి విశేష పూజలు

**అమరాపురం మార్చి 23 ప్రభాతవార్త**



మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికతకు నిలయమైన స్వామి వారి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. ముఖ్యంగా తెల్లవారుజామున ఆలయ అర్చకులు అభిషేకం, అర్చనలతోపాటు విశేషపూజలు నిర్వహించినారు.

## నేడు సుంకం వసూళ్ల హక్కుకు సీల్డ్ టెండర్లు

-ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్



ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

**ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త**

పంచాయతీ ఆయాదాన్ని ఇచ్చే వనరుల నుండి సుంకం వసూళ్ళ హక్కు సోమవారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీల్డ్ టెండర్లను నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా ఏప్రిల్ 1 నుండి 2026 మార్చి 31 వరకు దినసరి మార్కెట్, బస్టాండు, కసాయి అంగళ్లు, మేకల గొర్రెల మార్కెట్టు, పాయిఖానాల నుండి రుసుము వసూళు హక్కుతోపాటు ప్రజారోగ్య సామాగ్రి సరఫరా చేయుట, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్, పొడి సున్నం, మెలాథిన్ సరఫరా చేయడం, ప్రజారోగ్య సిబ్బందికి కొబ్బెర నూనె, సబ్బులు, సరఫరా చేయడం, స్టేషనరీ, సిబ్బందికి పాదరక్షలు, యూనిఫారం గుడ్డలు సరఫరా చేయడం, రక్షిత మంచినీటి సరఫరా పథకం యొక్క మోటారు రీవైండింగ్ చేయడం, వీధి విద్యుత్ దీపాలు, సామగ్రి సరఫరా చేయడం, తడి, పొడి చెత్త సేకరించడానికి ట్రై సైకిల్ రిక్షాలు సరఫరా చేసే హక్కులకుగాను సీల్డు టెండర్లను నిర్వహించి హెచ్చు టెండర్‌దారులకు టెండర్లను ఖరారు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు పంచాయతీ కార్యదర్శిచే లేక ఆయన అనుమతి పొదిన వారిచేగాని సీల్డ్ టెండర్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. అదేరోజు మధ్యాన్నం 3 గంటలకు టెండరుదారుల సమక్షంలో సీల్డ్ టెండర్లను తెరిచి నిబంధనల మేరకు టెండర్లను ఖరారు చేయడం జరుగుతుందని కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ వివరించారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

-చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ, ఆపరేషన్లకై 22 మంది ఎంపిక



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త**

చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్‌లో ఆదివారం జరిగిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. తాడిపత్రికి చెందిన షబానా ఐ కేర్ ఆసుపత్రి, ప్రొద్దుటూరుకు చెందిన రవి నేత్రాలయంచే కంటి వైద్యులు డాక్టర్ జగదీష్ బృందం 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 22 మందిని కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. మరో 85 మందిని కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ ఛైర్మెన్ మంద విజయ్‌కుమార్, వైస్ ఛైర్మెన్ మధు, వివిధ సంఘాల నాయకులు రాము, రాజశేఖర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో ఏకపక్ష విధానాలు

**హిందూపురం మార్చి 23 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ హిందూపురంలో కొందరు అవలంబిస్తున్న ఏకపక్ష విధానాలను తాము వ్యతిరేకిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కె. వెంకటా చలపతి స్పష్టం చేశారు. దీనిపై త్వరలో తన సహచర పార్టీ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పార్టీ హై కమాండ్ కూడా నిర్లక్ష్య ధోరణిని వీడి చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైతులను నట్టేట ముంచిన 11 గ్రీన్ కావేరి మొక్కజొన్న

- సీడ్ కంపెనీలు లక్షల్లో నష్టపోయిన రైతులు
- సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరిన రైతులు



మొక్కజొన్న గింజలు లేని కంకులు

బ్రహ్మసముద్రం మార్చి 23 ప్రభాతవార్త



రైతు సుధాకర్

మండలంలోని మాముదూరు గ్రామానికి చెందిన రైతులు సుదర్శన్ మల్లారెడ్డి తిమ్మారెడ్డి ఏరి స్వామి మంజు రైతులు మొక్కజొన్న సీడ్స్ విత్తనాలు పండిస్తే లక్షల్లో లాభం వస్తుందని లెవెన్ గ్రీన్ కావేరి సీడ్స్ కంపెనీల మొక్కజొన్న విత్తనాలు సదరు కంపెనీల ఉద్యోగులతో మొక్కజొన్న సీడ్ విత్తనాలు తీసుకొని నాటుకున్న రైతులకు నిరాశ మిగిలింది కోతకొచ్చిన పంటను చూసి రైతుల లబోదిబోమంటున్నారు లక్షల్లో లాభం వస్తుందని నమ్మబలికిన కంపెనీలు సుమారు 30 ఎకరాలకు పైగా మొక్కజొన్న నాటిన రైతులకు నిరాశ మిగిలింది ఎకరాకు సుమారు 30 వేల దాకా పెట్టుబడులు పెట్టిన రైతులకు ఎకరాకు పదివేలు కూడా రాకపోవడంతో పెట్టిన పంట దిగుబడి రాకుండా నాణ్యతలేని విత్తనాలు రైతులకు సదరు కంపెనీ నమ్మించి మోసం చేశారని రైతులు వాపోతున్నారు పంట దిగుబడి రాలేదని సదరు కంపెనీల యజమానులతో రైతులు మాట్లాడితే మీరు పంటలు పెట్టుబడులు పంటకు నీరు సరిగా పెట్టలేదని రైతులది తప్పుగా చూపిస్తున్నారని మాముదూరు గ్రామ రైతులు వాపోయారు 11 గ్రీన్ కావేరి సీడ్స్ కంపెనీ యజమానులపై చర్యలు తీసుకొని రైతులకు జరిగిన అన్యాయాన్ని కంపెనీలను నమ్మి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కంపెనీల ద్వారా రైతులకు ప్రభుత్వమే అందించాలని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు రైతులను మోసం చేస్తున్న కావేరి సీడ్స్ కంపెనీలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేస్తుందా వేచి చూడాలి కావేరి సీడ్స్ కంపెనీ యాజమాన్యం బ్రహ్మసముద్రం మండలం కేంద్రంలోని తిప్పేసామి అనే రైతుకు కూడా అన్యాయం చేసిందని గతంలో రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## వివాహానికి హాజరైన ధర్మతేజ

శెట్టూరు, మార్చ్ 23, ప్రభాతవార్త



నూతన వదువరులను ఆశీర్వదించిన టిడిపి యువ నాయకుడు ధర్మతేజ

శెట్టూరు మండలం ములక లేడు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఆహ్వానం మేరకు లక్ష్మంపల్లి గ్రామంలో జరిగిన సురేష్,త్రిషల వివాహ వేడుకకు మండల టీడీపీ నాయకులతో కలసి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు తమ గ్రామానికి శుభకార్యానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ యువ నాయకునికి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్. టి ఆర్ తిప్పేస్వామి. మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్. జిల్లా ప్రధాన కార్యదర్శి రామరాజు నాయకులు. అది శేష. బొజ్జప్ప. వీరభద్ర. హనుమంత పాల్గొన్నారు

## మల్లేశ్వర స్వామి ఆలయ అర్చకుడు మృతి

కంబదూరు ,మార్చి23, ప్రభాతవార్త




మంజునాథ్ ఫైల్ ఫోటో

కంబదూరు కమల మల్లేశ్వరస్వామి ఆలయం లో అర్చకులుగా పనిచేస్తున్న మంజునాథ (49) ఆదివారం ఉదయం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవదాయశాఖ అధికారులు, స్థానిక నాయకులు మృతదేహానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియ ఖర్చులకు పదివేల రూపాయలు చెక్కు రూపంలో అందజేశారు. దీంతో మృతుని కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులకు కోరుతున్నారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## బలిజ యువత కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

-రాయలసీమ మహాబలిజ సంఘం యువజన నాయకులు రమేష్



రమేష్‌ను సన్మానిస్తున్న బలిజ సంఘం నాయకులు

కణేకల్లు, మార్చి 23 ప్రభాతవార్త

బలిజ యూత్ కలిసికట్టుగా ఉండాలని కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చునని రాయలసీమ మహాబలిజ సంఘం యువన అధ్యక్షులు రమేష్ అన్నారు. రాయదుర్గం వాణి ప్రైవేట్ పాఠశాల నందు ఆదివారం నియోకవర్గ వ్యాప్తంగా ఉన్న సభ్యులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సీమ మహామలిజ సంఘం యోన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ బలిజ కులస్తులు అన్ని రంగాలతో పాటు రాజకీయంఒ కూడా రాణించాలని పిలుపునిచా్రు. ఈ రోజుల్లో రాజకీయం విలువలు లేకుండా పోయిందని యువత రాజకీయాలకు వచ్చినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పనులు నడుస్తుందన్నారు. మన కులస్తులంతా ఉరికొకరు సహాయం చేసుకుంటూ అబివృద్ధి చెందాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బలిజ కులస్తులను ఏ అవసరమొచ్చినా రాయలసీమ మహాబలిజ సంగం అండగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో యువత కక్షలు గలాట్లు, కొట్లాటకు పోకుండా తోటి కులస్తులతో అందరితోనూ కలిసికట్టుగా ఉంటూ బలిజ కులస్తులంటేనే నీతి నిజాయితీకి మంచికి మానవత్వానికి ఉండేవారు అనేలా మనం ఇరుగు పొరుగు వారితో ఉండాలన్నారు. అనంతరం రాయదుర్గం బలిజ సంఘం ఆధ్వర్యంలో రమేష్‌కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు సంఘం అధ్యక్షులు ముత్తం మురళి, గౌరవాధ్యక్షులు రాపా ప్రకాష్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డిపల్లి ప్రసాద్, కోశాధికారి గుడి గుండ్లు గంగాధర, బలిజ సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, పవన్, పసుపులేటి రాజు, సత్యనారాయణ, నాగేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మండల పూజ

- 41రోజులు దీక్ష అనంతరం నరసింహునికి ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

రాయదుర్గం, మార్చి 23 ప్రభాతవార్త:

రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దీక్షసావముల మండల పూజ ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు రామమూర్తి స్వామి ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అర్చకులు సుబ్రహ్మణ్యం సుప్రభాతసేవ, పంచామృతాబిషేకం, పుష్పఅలంకరణ సేవలు నిర్వహించారు. అనంతరం దీక్షస్వాములు 14 సోపానాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంప్రదాయం ప్రకారం కాలవ శ్రీనివాసులకు ఆహ్వానం ఫలికారు. ఆలయ కమిటి అధ్యక్షులు ఎన్‌టి తిప్పేస్వామి ఎమ్మెల్యేకు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ధర్మన్న, సత్యనారాయణ, నరసింహులు, గురునాథరెడ్డి, రామిరెడ్డి, ఆనందరెడ్డి, టిడిపి నాయకులు హనుమంతు, పసుపులేటి రాజు, జోగప్ప, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మార్చి 23 ప్రభాతవార్త



ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

వేసవికాలంలో పలు ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చిన ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, విసృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద సూర్యసేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కాలవ చేతుల మీదుగా మొదటి రోజు మజ్జిగను ప్రజలకు పంపిణీ చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు, ప్రజలకు సంబందించిన సేవా కార్యక్రమాలు సూర్యసేవా సమితివారు మరింత విస్రృతంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యసేవా సమితి జాయింట్ సెక్రెటరీ దబబిడి శేఖర్, ట్రెజరర్ బిఎన్ నరసింహా, మాజీ ప్రెసిడెంట్ సి.మల్లికార్జున, డాక్టర్ షబ్బీర్, పామిడి తిప్పేస్వామి,నిషార్,అనిల్,హిందీ పండిట్ సురేష్, రాజ్‌కుమార్, చెక్క శీన, మిలిటరీ వన్నూరుస్వామి,మురళి,ఎర్రిస్వామి,గోల్డ్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## మురడి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కాలవను ఆహ్వానించిన ఈఓ, గ్రామస్థులు



గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, ఈఓ, గ్రామ పెద్దలు.

డి.హీరేహాళ్, మార్చి 23 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల పరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మురడి ఆంజినేయస్వామి బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఈఓ నరసింహారెడ్డి, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు తదితరులు ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను ఈఓ, గ్రామ పెద్దలు శాలువావేసి పూలమాలతో ఘనంగా సత్కరించి బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన సోమవారం సాయంకాలం 7గంటలకు ముత్యాల పల్లకి ఉత్సవం, ఏప్రిల్ 1వ తేదీన మంగళవారం సాయంకాలం 5గంటలకు శ్రీవారి రథోత్సవం, 2వ తేదీన బుధవారం ఉదయం 9.30సామూహిక వివాహాలు, రాత్రి 7.30నిమిషాలకు లంకాదహనం, 6వ తేదీన ఆదివారం ఉదయం 10గంటల నుండి 12.30లకు శ్రీ సీతారాముల తిరుకళ్యాణోత్సవం ఉంటాయన్నారు. పై ఉత్సవ కార్యక్రమాలకు తప్పక హాజరు కావాలని ఎమ్మెలేన వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గంగాధర, ముసలిరెడ్డి తదితర మురడి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మెట్టు



సర్పంచ్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి.

కణేకల్లు, మార్చి 23 ప్రభాతవార్త:

మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామ సర్పంచ్ కే.వన్నప్ప ప్రమదవశాత్తు బైక్ నుండి క్రిందకు పడి ఆసుపత్రిలో చికిత్స పొంది గ్రామానికి విచ్చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాదుయదుర్గం నియోకవర్గం వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదివారం సర్పంచ్ వన్నప్ప స్వగృహంకు చేరుకుని ఆయన్ని పరామర్శించారు. డాక్టర్ సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకొని, మీరు త్వరగా కోలుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపిపి ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, ఎంద్రాకాయల వంద్రప్ప, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రిజిస్ట్రేషన్ ఐడీ చేపించుకోవడం తప్పనిసరి : ఏవో సరిత

బ్రహ్మసముద్రం మార్చి 23 ప్రభాతవార్త



అగ్రికల్చర్ ఆఫీసర్ సరిత

బ్రహ్మసముద్రం మండలంలో ఇప్పటివరకు 1410 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇంకా 9297 రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు సాంకేతిక కారణాలతో ఇప్పటివరకు రైతు లు విశిష్ట సంఖ్యనీ నమోదు చేసుకోలేదని కనుక రాబోవు ఐదు రోజుల్లో రైతులందరూ వారి యొక్క రైతు సేవ కేంద్రం లలో వ్యవసాయ సిబ్బందినీ సంప్రదించి పట్టాదారు పుస్తకము ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ ఫోన్ తీసుకుని వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి



ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసరంగా ప్రాథమిక చికిత్స అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి, తమకు వృత్తి పరిరక్షణకై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రాథమిక చికిత్స కేంద్రం ఆర్ఎంపిలు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్రస్థాయిలో జిల్లా కేంద్రంలో అనంతపురం ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న 30వ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలంటూ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు డాక్టర్ నాగేంద్ర ఆధ్వర్యంలో ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఆయనకు జ్ఞాపిక అందచేశారు. తమ గుర్తింపుకై జరుగుతున్న కార్యక్రమానికి ఐక్యతకు నాందిగా ప్రతి ఒక్క ఆర్ఎంపిలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే జయరాంకు ఘనసత్కారం



ఎమ్మెల్యే జయరాంను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బేడ బుడగజంగాల కులాలను ఎస్‌సిలో చేర్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను బుడగ జంగాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అశ్వనాగప్ప ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు శాసనసభలో తీర్మానం చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుడగజంగాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు



భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త

పట్టణంలో ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు వెంకటేశు, సురేష్, బ్రహ్మయ్య, ఓబులేష్, అశ్వనాగప్ప, వెంకటపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జెవివి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, డాక్టర్ రంగన్న, శ్రీధర్‌గౌడ్, ఎస్ఎఫ్ఐ రమేష్, అశోక్ వున్నారు. అదేవిధంగా పెన్షనర్ల కార్యాలయంలో సంఘం కార్యదర్శులు కుళ్లాయి బాబు, రామ్మోహన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నారు . స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఆయన చేసిన ప్రాణత్యాగాన్ని పలువురు స్మరించుకున్నారు.

## గోడపత్రికలు విడుదల

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

చారిత్రాత్మకంగా ప్రసిద్ధి గాంచిన గుత్తికోటలోని రామస్వామి దేవస్థానంలో త్వరలో జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆదివారం విడుదల చేశారు. ఏప్రిల్ 6న ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. స్వామివారి కల్యాణోత్సవంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన చక్రపాణి, అన్నపూర్ణ ప్రసాద్, రమేష్, చంద్రబాబు, మంజు, శేషాచలపతి, తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ వర్ధంతికి నివాళులు



భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

బెలుగుప్ప, మార్చి 23 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్‌లో భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. మనదేశం కోసం స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లాంటి యువ కిషోరులు స్వాతంత్ర ్యం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. స్వేచ్ఛ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, లౌకిక వాదం లాంటి పోరాటాలతో దేశం కోసం ఎన్నో పోరాటాలు చేసి వీర మరణం పొందారన్నారు. అందులో భాగంగా బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థులను, ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం తన స్వలాభం కోసం రాజకీయ పెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. రైతులు కూడా పండిస్తున్న ధాన్యాన్ని ప్రైవేట్ పరం చేస్తూ రైతులను ఎన్నో బాధలు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని త్వరలో గద్దె దింపాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాగర్, కిరణ్, చిరంజీవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవిలో దరఖాస్తుల ఆహ్వానం

డి.హీరేహాళ్, మార్చి 23 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 6వ తరగతి నుండి 11వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ఎస్ఓ శిల్ప శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 11వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

-కంటి, గుండె, గొంతు, చెవి రోగులకు వైద్య పరీక్షలకు, ఆపరేషన్లకై ఎంపిక
-హాజరైన ఆర్డీటీ ఆర్డీ, వజ్రకరూరు సర్పంచ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ తదితరులు



కంటి వైద్య పరీక్షలు నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో ఆదివారం దళిత గిరిజన హక్కుల సాధన సమితి (డీజీహెచ్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నంద్యాలకు చెందిన శాంతిరామ్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి, గుండె ఆపరేషన్లు, గొంతు, చెవి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ అధ్యక్షతన జరిగిన వైద్య శిబిరానికి ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ కృష్ణవేణి, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, కేజీబీవీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తదితరులు ముఖ్య అతిధులుగా హాజరై ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వళన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. టీం లీడర్ సురేష్‌బాబు పర్యవేక్షణలో జరిగిన వైద్య శిబిరంలో జనరల్ ఎండీ డాక్టర్ సైఫుల్లా, ఈఎన్‌టీ స్పెషలిస్టు డాక్టర్ రాఘవేంద్ర, ఆప్తమాలజిస్టులు కె.బందయ్య, కె.భాస్కర్ బృందం పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన రోగులకు అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి 21 మందికి కంటి శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. వీరిని నంద్యాలకు తరలించి అక్కడ శస్త్ర చికిత్సల అనంతరం ఉరవకొండకు చేర్చడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీహెచ్ఎస్ఎస్ నాయకులు సాకే బి.రమేష్, లత్తవరం చంద్రశేఖర్, ఓంకార్, ఎంఆర్‌పీఎస్ నాయకులు బెంజిమన్, పాల్తూరు ఆనందరాజు, కోనాపురం ఎర్రిస్వామి, బి.విజయ్‌కుమార్, వెలిగొండ నాగరాజు, బసవరాజు, లక్ష్మన్న, పీసీ ప్యాపిలి చిరంజీవి, ఆమిద్యాల గణేష్, రాంపురం చెన్నప్ప, కౌకుంట్ల సురేష్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు ఆదర్శప్రాయం

-వర్ధంతి కార్యక్రమంలో సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు



వజ్రకరూరులో భగత్ సింగ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల త్యాగం నేటి యువతకు ఆదర్శప్రాయమని సీపీఎం ప్రాంతీయ కార్యదరి ్శ రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు, హరుణ్‌రషీద్ అన్నారు. పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు 94వ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల దాస్యశృంకలాల నుంచి భరతమాత విముక్తి కోసం పోరాటాలు చేసి అతి పిన్నవయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు చిరస్మరణీయులన్నారు. నేటి యువత వారి దేశభక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మురళి, రామాంజినేయులు పాల్గొన్నారు.

**వ జ్రకరూరులో...** వజ్రకరూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంవద్ద ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిను సీపీఎం పార్టీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదరి ్శ విరుపాక్షి, జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, హమాలీ యూనియన్ నాయకులు చంద్రశేఖర్, చాబాల సుధాకర్, పెద్దన్న, సుధాకర్, తలారి ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



బెస్త రామాంజినేయులు (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో మసీదు ప్రాంతంలో నివాసముండే బెస్త రామాంజినేయులు (39) అనే దినసరి కూలి వడదెబ్బతో ఆదివారం మృతి చెందాడు. ఉరవకొండలోని ఒక కూరగాయల మండిలో పనిచేస్తున్న ఆయన మధ్యాన్నం గ్రామంలోని ఆర్డీటీ కాలనీ వద్ద నుండి నడుచుకొంటూ ఇంటికి వెళుతూ స్థానిక ఆంజినేయస్వామి గుడి వద్దకు రాగానే ఎండ తీవ్రతకు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని బెస్త రామాంజినేయులును ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడు బెస్త రామాంజినేయులుకు భార్య లక్ష్మి, కుమార్తె మానస, కొడుకు మోహన్ ఉన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబం కావడంతో కుటుంబ ప్రధాన పోషకుడు వడదెబ్బతో అకాల మరణం చెందడటంతో కుటుంబంలో పెను విషాదం అలుముకుంది. గ్రామ మాజీ సర్పంచ్ సి.చిరంజీవి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల పోరాటం స్ఫూర్తిదాయం

-ఉరవకొండలో ఘనంగా వర్ధంతి, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



భగత్‌సింగ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

స్వాతంత్ర పోరాట యోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల పోరాటం సూర్పిదాయకమని వక్తలు కొనియాడారు. వారి వర్ధంతిను ఆదివారం ఉరవకొండలో వివిధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాటిల్ నిరంజన్‌గౌడ్, రామస్వామి, ఈడిగ వేణుగౌడ్ తదితరులు మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్‌లోని కత్కర్ కలాన్ గ్రామంలో భగత్‌సింగ్ జన్మించారని తన 13వ యేటనే సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. 1919లో జరిగిన జలియన్ వాలాబాగఖ కాలేజీలో చేరి 23 యేళ్ల వయసులో పెళ్లి చేసుకోను అని ఇంట్లో ఉత్తరంరాసి స్వాతంత్ర పోరాటంలో చేసి 1931 మార్చి 23న దేశం కోసం తన స్నేహితులు సుఖ్‌దేవ్, రాజ్‌గురులతో కలిసి ప్రాణత్యాగం చేసి అమరులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, బండి వినోద్, వేల్పుల మురళి, తలారి వీరేష్, పుల్లయ్య, మహేష్, బాబు, రాము, కరెంటు గోపాల్, భాస్కర్, ప్రభాకర్, వాసు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

